19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 07 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 6:** తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, యూరియా కొరతపై కేంద్రం బాధ్యత వహించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో కంటే తెలంగాణ రాష్ట్రానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉందని, రామగుండం కర్మాగారం మూతపడడంతో యూరియా కొరత ఏర్పడుతుందని, రైతాంగానికి సకాలంలో యూరియా అందించడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేస్తుందన్నారు. సాధారణంగా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం యూరియా పంపిణీ చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్లు చిన్నచూపు వీడి తెలంగాణకు కావాల్సిన యూరియా వాటాను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో యూరియా సమస్య పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## వినాయక..... సెలవిక



**-జగిత్యాలలో రెండవ రోజు కోలాహలంగా గణేష్ నిమజ్జనం**
**-అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 6:** జగిత్యాలలో గణపతుల నిమజ్జనం భక్తుల ఆటపాటలు, వివిధ వేషాధారణలతో జై బోలో గణేష్ మహరాజ్ కి జై అనే నినాదాలతో కోలాహలంగా జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన పిదప ఉత్తర పూజ గావించిన అనంతరం ఆనందోత్సాహాల మధ్య అందంగా అలంకరించిన వాహనాల్లో గణపతులను పెట్టి నిర్వాహకులు నిమజ్జనం చేశారు. శనివారం రెండవ రోజు వినాయక నిమజ్జనంలో భాగంగా జగిత్యాల గణనాథులను చింతకుంట చెరువులో నిమజ్జనం చేయగా మున్సిపల్, కెవెన్యూ సిబ్బంది క్రేన్లను ఏర్పాటు చేయడమే కాకుండా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయగా నిమజ్జనం ప్రశాంతంగా చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ -2లో

## ప్రజా సంక్షేమానికి గణేశుని ఆశీస్సులు

**-రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి లక్ష్మణ్ కుమార్**





రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రజా సంక్షేమానికి కట్టుబడి చిత్తశుద్ధితో అంకిత భావంతో కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ ఆశీస్సులు అందించాలని గణేషుని ప్రార్థిస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి, ధర్మపురి ఎమ్మెల్యే , డిసిసి అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ అన్నారు. శని వారం ధర్మపురి క్షేత్రంలో గణపతి నిమజ్జనం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతి పండగను ఘనంగా నిర్వహించే దిశగా ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదని, తదనుగుణంగా ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నదన్నారు. ధర్మపురి క్షేత్రంలో ఏర్పాట్లు భేషుగ్గా ఉన్నాయని లక్ష్మణ్ కుమార్ అభినందించారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**నేత్ర పర్వంగా వినాయక నిమజ్జనం**

ధర్మపురి క్షేత్రంలో శనివారం అర్ధరాత్రి వరకూ వినాయక నిమజ్జన వేడుకలు నేత్ర పర్వంగా జరిగాయి. పట్టణం లోని పలు కూడళ్ళలో, వాడవాడలా ప్రతిష్ఠించిన గణేశ విగ్రహాలను పట్టణ ప్రధాన రహదారి గుండా క్రమ పద్ధతిన ఊరేగింపులు నిర్వహించగా, ముందుగా నంది విగ్రహ కూడలి వద్ద మున్సిపాలిటి ఆధ్వర్యంలో ఆహ్వాన వేదిక ఏర్పాటు చేసి, వివిధ మంటపాల వద్ద పూజించిన గణపతులను స్వాగతించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గణపతి విగ్రహానికి ముందు కొబ్బరికాయ కొట్టి, నిమజ్జన ఊరేగింపును ప్రారంభించారు. స్థానిక ఇసుక స్థంభం వద్ద విహెచ్ పి ఆధ్వర్యంలో ఆహ్వాన వేదిక ఏర్పాటు చేయగా, పోలీసుల ద్వారా వివిధ గణేశ విగ్రహాలను క్రమబద్ధీకరించారు. సాయంత్రం ఆరు గంటల నుండి నిమజ్జన కార్యక్రమం అర్ధ రాత్రి దాటే వరకూ కొనసాగగా, చంద్రశేఖర పంచాయతన స్థిత గణపతితో ప్రారంభించి, నిమజ్జన ఊరేగింపులో వందలాది గణేశ విగ్రహాలను భగవన్నామ స్మరణలతో, భజనలతో, నృత్యాలతో, వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో ఆబాల గోపాలం తోడురాగా ఊరేగించి, పవిత్ర గోదావరి నదీ జలాలలో నిమజ్జనం గావించి, మంగళ స్నానాలు ఆచరించారు. ముత్తయిదువులు మంగళ హారతులు చేతబూని విఘ్న నాయకులకు స్వాగతం పలికారు. గణేశ ఉత్సవ కమిటీల అధ్వర్యంలో పులిహోరాది ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ముస్లిం మైనారిటీ నాయకులు కార్యక్రమాలను పర్యవేక్షిండం విశేషం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసుల ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. నర్సయ్యపల్లె, కోరండ్లపల్లె తదితర గ్రామాలనుండి తెచ్చిన గణ పతి విగ్రహాలను క్రమపద్ధతిలో ఊరేగించి గోదావరిలో నిమజ్జనం చేశారు.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి

## ప్రతిష్టాత్మక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు



**చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్ 06 :** విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడమే కాకుఃడా వాటిలో పాల్గొనేదెందుకు తగినటువంటి ప్రోత్సాహాన్ని అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విద్యార్థిని అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళల పట్ల కూడా అవగాహన పెంపొందించి వివిధ కళా ప్రదర్శనలలో పాల్గొనేందుకు ఆసక్తిని పెంపొందించడమే కాకుండా వాటిలో పాల్గొని విజేతలుగా నిలవాలని వారు కోరారు. కళల ద్వారా విద్యార్థులకు రోజువారి ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం కల్పించవచ్చుని మరియు కళలు విద్యార్థులకు ఎంతో సంతోషాన్ని చేకూరుస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని గుర్తు చేస్తూ ప్రతి విద్యార్థి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు మరియు వివిధ సంస్థల వారు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను చాటి పాఠశాల ఔనత్యాన్ని పెంపొందించాలని వారు సూచించారు.ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సుమారు 4500 మంది విద్యార్థుల పైగా వారితో నిర్వహించినటువంటి కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాఠశాల చెందినటువంటి గజబింకార్ శ్రీ నిత్య, ఆరో తరగతి, సుమారు 4500 మంది కళాకారులతో నిర్వహించినటువంటి కూచిపూడి నృత్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కాకుండా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని విద్యార్థినికి పుష్పగుచ్ఛంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల పనులను

## వేగవంతంగా పూర్తి చేయాలి

**-జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 6:** ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారు లను ఆదేశించారు. శనివారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దమ్మాయి పేట గ్రామంలో పంచాయతీ భవన నిర్మా ణ పనులను, అంగన్వాడి స్కూల్ భవన నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన భూ స్థలంలో నిర్మల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు కావలసిన మెటీరియల్ ఇసుక, కంకర, ఇటుక, సిమెంటు స్టీల్స్ కావలసి న వాటిని సరైన ధరలకు ఇప్పించాలని, గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇం డ్లు స్టార్ట్ చేయని వారు ఉంటే వెంటనే స్టార్ట్ చేయించాలని అధికారులకు ఆదే శించారు. ఈజీఎస్ నిధులతో మంజూ రైన గ్రామపంచాయతీ బిల్డింగులు అంగన్వాడి బిల్డింగ్స్ స్కూల్ బిల్డింగ్స్ కొం'కు పరిశీలించిన భూ స్థలంలో త్వరగా వేగవంతంగా పనులను ప్రారంభిం చా లని అధికారులకు ఆదేశించారు. అనం తరం-2లో



# వినాయక... సెలవిక

నేతృత్వంలో జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో జగిత్యాల పట్టణ, జగిత్యాల రూరల్, ధర్మపురి, మాల్యాల సిఐలు కరుణాకర్, సుధాకర్, రాం నర్సింహారెడ్డి, నీలం కవి లు, ఆర్ఎస్ఐ, ఎస్సైలు, ఆర్ఎఎస్సైలు, జిల్లా గార్డులు, పోలీసులు టవర్ సర్కిల్, కొత్త బస్టాండ్ చౌరాస్తా, ఆర్డీఓ చౌరస్తా, చింత కుంట చెరువు, తీన్ ఖని చౌరస్తా, పాత బస్టాండ్, అన్నపూర్ణ చౌరస్తా తదితర ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు చేపట్టగా గణపతుల శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగుతుంది. విశ్వహిందూ పరిషత్ నాయకులు టవర్ సర్కిల్ వద్ద శోభాయాత్ర వినాయకులకు కొబ్బరికాయలు కొట్టి ర్వాహకులకు మెమోంటోలు అందించారు. దేవిశ్రీ గార్డెన్, బట్టివాడ, పోచమ్మవాడ, కృష్ణా నగర్, బై పాస్ రోడ్డు, విద్యానగర్ మైనముగడ్డ, వాణి నగర్, మోచి బజార్, జమ్మి గద్దె, మార్కండేయ గుడి, టవర్ సర్కిల్, పురాణి పేట, భాగ్యనగర్, గోవిందుపల్లె, వీరయ్య గుడి, కొత్తవాడ తదితర ప్రాంతాల్లోని గణపతులను అందంగా అలంకరించిన వాహనాల్లో వినాయకులను కూర్చోబెట్టి జై గణేశా అంటూ పట్టణంలో శోభాయాత్ర నిర్వహించి చింతకుంటా చెరువులో నిమజ్జనం చేశారు. గంగమ్మ ఒడికి చేరిన గణపతులను చివరిసారిగా కొలుస్తూ అందరిని చల్లంగా చూడాలని మళ్ళొచ్చే ఏడాదికి అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటామని వినాయక సెలవికా అంటూ భక్తులు వేడుకుంటూ సాగనంపారు.



### ఇందిరమ్మ ఇండ్ల పనులను

## వేగవంతంగా పూర్తి చేయాలి

కొడిమ్యాల మండలం దేశాయిపేట గ్రామంలో అంగన్వాడి స్కూల్ పిల్లలు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కు చిన్నారులు పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంజనీరింగ్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎంపీడీవో స్వరూప, తహసిల్దార్, అధికారులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయికి క్రీడలకు ఎంపికైన వివేకానంద విద్యార్థులు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 06(చురకలు):**ఎస్ జి ఎఫ్ మండల స్థాయి లో జరిగిన, ఖో ఖో, కబడ్డి, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రీడాపో టీలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిజోనల్ స్థాయిలో జరిగే క్రీడా పో టీలకు ఎంపికయ్యారు.సుల్తానాబాద్ మండల జ ట్లకు ఎంపికైన వివేకానంద పాఠశాల విద్యార్థులు హర్షతేజ, మనోజ్ కుమార్, సాహితీ, గౌతమ్ లను వివేకానంద విద్యా సంస్థల చైర్మెన్ భూసారపు బా లకిషన్, ప్రసాద్ డైరెక్టర్ భూసారపు రవీందర్, డై రక్టర్ ఉమారాణి పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత ,సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్, వైస్ ప్రిన్సిపాల్ రజిత, వ్యాయామ ఉ పాధ్యాయులు ఎస్.కె ఇక్బాల్ తో పాటు అధ్యా పకబృందం అభినందించారు.

# సహ్యాద్రి ఒడిలో సజీవ చిత్రపటం: కుంటాల జలపాతం



తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలోని సహ్యాద్రి పర్వత పంక్తుల మధ్య సాగే కుంటాల జలపాతం ప్రకృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామ సమీపంలో గోదావరి ఉపనది కడెం నది పై ఏర్పడిన ఈ జలపాతం రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైనదిగా గుర్తింపు పొందింది. జిల్లా కేంద్రం ఆదిలాబాద్ నుండి సుమారు అరవై కిలోమీటర్ల దూరంలో, జాతీయ రహదారి 44కు సమీపంలో ఉండటంతో పర్యాటకులకు చేరుకోవడం సులభమే. సుమారు 45 మీటర్ల ఎత్తు నుంచి జలపాతంలా కురిసే నీటి ప్రవాహం ఘోషిస్తూ కిందకు జారిపడే దృశ్యం అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ ప్రాంతానికి శకుంతల, దుష్యంతుల పురాణ కథతోనూ అనుబంధం ఉంది. స్థానికుల విశ్వాసం ప్రకారం శకుంతల ఈ జలపాతం వద్ద తరచుగా స్నానం చేసేదని చెబుతారు. ఈ కారణంగా కుంటాల జలపాతం ఆధ్యాత్మికతతో కూడిన ప్రాధాన్యం కూడా సంతరించుకుంది. జలపాతం సమీపంలోని రాతిగుహల్లో ప్రతిష్ఠితమైన శివలింగాలు ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా జరిగే సోమన్న జాతరకు కేంద్రంగా నిలుస్తాయి. వేలాది మంది భక్తులు ఆ లింగాలను దర్శించుకుని పూజలు చేసి జాతరలో పాల్గొంటారు. కుంటాల పరిసరాలలో మూడు జలగుండాలు ఉండగా, వాటిలో ప్రముఖమైనది సోమన్న గుండం. అడవులతో నిండిన ఈ ప్రాంతం ప్రకృతి వైవిధ్యానికి నిలయం. టేకు చెట్లు అధికంగా ఉండే ఈ అటవీ ప్రదేశంలో అనేక జంతువులు, పక్షులు విస్తారంగా కనిపిస్తాయి. వర్షాకాలం రాగానే ఈ ప్రాంతం సజీవ చిత్రపటంలా మారుతుంది. జూలై నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో కడెం నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహించి జలపాతం మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ సమయంలో ఒకేరోజులో పదివేల నుండి పదిహేను వేల వరకు సందర్శకులు రావడం సాధారణం. పర్యాటక శాఖ అంచనాల ప్రకారం వర్షాకాలంలో లక్ష మందికి పైగా పర్యాటకులు ఈ జలపాతం సోయగాన్ని ఆస్వాదించేందుకు వస్తారు. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి కూడా విస్తారంగా సందర్శకులు తరలివస్తారు. టీఎస్ఆర్టీసీ వారాంతపు ప్రత్యేక బస్సు సర్వీసులు ఈ రద్దీకి సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. అయితే ఈ స్థలంలో పర్యాటక సౌకర్యాలు తక్కువగా ఉండటం పెద్ద సమస్యగా మారింది. పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, త్రాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలు సరిపోక సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా స్థానిక ప్రజలు అభివృద్ధి కోసం విన్నవించినా ప్రతిపాదనలు పత్రాలపై మాత్రమే నిలిచిపోతున్నాయి. ఇదే సమయంలో భద్రతా పరమైన లోపాలు కూడా తీవ్ర సమస్యగా మారాయి. ఇప్పటివరకు జలపాతం వద్ద జారి పడటం, ఈతకు ప్రయత్నించడం వంటి కారణాలతో కనీసం ముప్పై అయిదు ప్రాణనష్టాలు సంభవించినట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. అందువల్ల అధికారులు ఈతకు నిషేధం విధించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరించే సందర్శకులు ప్రమాదాలకు గురవుతూనే ఉన్నారు. మాన్సూన్ ముందుగానే వచ్చిన సంవత్సరాల్లో పర్యాటక రద్దీ కూడా ముందుగానే మొదలవుతుంది. 2024లో జూన్ నెలలోనే ఒక్క వారాంతంలో ఇరవై వేలకుపైగా సందర్శకులు తరలివచ్చినట్లు నివేదికలు వెల్లడించాయి. అక్టోబర్ నుండి జనవరి వరకు నీటి ప్రవాహం తగ్గినా కుటుంబ విహారయాత్రలు, పాఠశాల టూర్లు, ఫోటోగ్రాఫర్లు ఈ ప్రదేశాన్ని సందర్శించడం ఆగదు. సీజన్ కాకపోయినా వారానికి కనీసం వెయ్యిమంది వరకు రాకపోకలు జరుగుతాయి. ప్రతి ఏడాది లక్షలాది పర్యాటకులను ఆకర్షిస్తున్నా సరైన మౌలిక సదుపాయాల లేమి, భద్రతా చర్యల లోపం వల్ల కుంటాల జలపాతం ప్రమాదకర ప్రాంతంగా కూడా మిగులుతోంది. సమగ్ర ప్రణాళికతో పర్యాటక శాఖ సదుపాయాలను పెంచి భద్రతా చర్యలను బలోపేతం చేస్తే కుంటాల జలపాతం దేశస్థాయి పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందే అవకాశముంది. ప్రస్తుతం మాత్రం ఇది తెలంగాణకు గర్వకారణమై, ప్రతి వానాకాలంలో సహస్రాదిక సందర్శకుల సందోహంతో నిండిపోతూ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే వారికి మరచిపోలేని అనుభూతిని అందిస్తోంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

# బహుముఖ ప్రజ్ఞకు ప్రతి రూపం భానుమతి

సెప్టెంబర్ 7...భానుమతీ రామకృష్ణ జయంతి

భానుమతీ రామకృష్ణ ... తెలుగు సినిమా ప్రేక్షకులకు, ప్రజలకు పరిచయం అవసరం లేని మహా కళాకారిణి. భారతదేశం గర్వించదగ్గ నటీమణుల్లో ఆమె ఒకరు. భానుమతి కేవలం ప్రముఖ దక్షిణ భారత సినిమా నటి మాత్రమే కాదు, నిర్మాత, దర్శకురాలు, స్టూడియో అధినేత్రి, రచయిత్రి, గాయని, సంగీత దర్శకురాలు. చిత్ర సీమలో ఆమె చేరుకున్న శిఖరాగ్రాలు అనితర సాధ్యం. ఏడు దశాబ్దాలు ఆమె సినీ కళామతల్లికి చేసిన సేవలు అజరామరాలు.భానుమతీ రామకృష్ణ (సెప్టెంబరు 7, 1926 – డిసెంబరు 24, 2005) ఒంగోలులో జన్మించింది. శాస్త్రీయ సంగీత కళాకారుడైన, తండ్రి బొమ్మరాజు వెంకట సుబ్బయ్య వద్ద సంగీతం అభ్యసించింది. అనేక కట్టుబాట్లు గల కుటుంబ వాతావరణంలో పెరిగినప్పటికీ ఆమె ఎంతో ధైర్యంగా 13 ఏళ్ళ చిరు ప్రాయంనాడే 1939 లో విడుదలైన “వరవిక్రయం” అనే సినిమాలో నటించింది. అయితే సినిమా నిర్మాణ సమయంలో తన కుమార్తెను తాకరాదని ఆమె తండ్రి షరతు విధించగా, హీరో, నిర్మాతలు అలాగే నడుచు కున్నారట.నటిగా, గాయనిగా, దర్శకురాలిగా, నిర్మాతగా, రచయితగా, సంగీత దర్శకురాలిగా విభిన్న కోణాలను స్పృశిస్తూ సాటిలేని మేటి తెలుగు కళాకారిణిగా ఎదిగింది. ఆమె 1943, ఆగష్టు 8 న తమిళ, తెలుగు చిత్ర నిర్మాత, డైరెక్టరు, ఎడిటరు అయిన శ్రీ పి.యస్. రామకృష్ణారావును ప్రేమ వివాహం చేసుకుంది. ఏకైక సంతానం భరణి. భరణి పేరు మీదనే భరణీ స్టూడియో నిర్మించి, అనేక చిత్రాలు నిర్మించారు. భానుమతి శ్రీ విద్యోపాసకురాలనీ, ఆమెకు జ్యోతిష్య, సాముద్రిక శాస్త్రాలలో మంచి అనుభవం ఉందన్న సంగతి కొద్ది మందికే తెలుసు. 1950 ప్రాంతాల్లోనే ఆమె నాడీ గ్రంథాల మీద పరిశోధన సాగించారని, హస్త సాముద్రిక వేత్త అని చెపుతారు. అలాగే శృంగేరీ పీఠాధిపతి అభినవ విద్యాతీర్థ స్వామివారి నుండి ఉపదేశం పొంది నిత్యమూ లలితా సహస్ర నామాలతో శ్రీ చక్రాన్ని అర్చించేవారనీ , సప్తశతీ పారాయణ చేసేవారనీ ప్రతీతి.2005 డిసెంబర్ 24 న చెన్నై లోని తన స్వగృహంలో భానుమతీ రామకృష్ణ పరమ పదించింది.భానుమతి అర్ధ శతాబ్దానికి పైబడి సినీ రంగంలో ఉన్నప్పటికీ, నటించిన సినిమాలు వంద వరకే. విజయా వారి మిస్సమ్మ సినిమాలో ప్రధాన పాత్రకు మొదట భానుమతినే ఎంపిక చేసు కున్నారు. అయితే అయితే కారణాంతరాల వల్ల ఆమె స్థానంలో సావిత్రిని తీసుకున్నారు. ఆ సంగతి గురించి ప్రస్తావిస్తూ, “నేను మిస్సమ్మలో నటించక పోవడం వల్ల సావిత్రి లాంటి గొప్పనటి వెలుగులోకి వచ్చింది”, అని సంతోషించింది. 1956 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ పురస్కారం, మూడు సార్లు జాతీయ అవార్డులు (అన్నై అను తమిళ సినిమాకు, అంతస్తులు, పల్నాటి యుద్ధం అను తెలుగు సినిమాలకు), అన్నాదురై నడిప్పుకు ఇళక్కనం (నటనకు వ్యాకరణం) అని బిరుదు పొందింది.1966లో ఆమె వ్రాసిన అత్తగారి కథలు అను హాస్యకథల సంపుటికి గాను పద్మశ్రీ బిరుదు ఇచ్చి, భారత ప్రభుత్వము సత్కరించింది. ఇదే సంపుటికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడెమీ అవార్డు కూడా వచ్చింది. 1975లో ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు కళా ప్రపూర్ణ ఇచ్చి సత్కరించింది. 1984లో కలైమామణి బిరుదుతో తమిళనాడు లోని ఐయ్యల్ నాటక మన్రము సత్కరించింది. బహుకళా ధీరతి శ్రీమతి అను బిరుదుతో 1984 ననే లయన్స్ క్లబ్బు సత్కరించింది. 1984లో తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటుతో సత్కరించింది. 1986లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రఘుపతి వెంకయ్య అవార్డును ఇచ్చింది. 1986లో ఉత్తమ దర్శకురాలిగా అవార్డును ఆంధ్ర ప్రభుత్వము నుండి అందుకుంది.గాయనిగా భానుమతి ఎంతో పేరుప్రతిష్టలు సంపాదించుకుంది. సినిమా పాటలే కాక రేడియో లోనూ, రికార్డుల్లోనూ ఆమె పాడిన పాటలు పాడింది. విజయవాడ రేడియో కేంద్రం ప్రారంభ మైనప్పుడు వినిపించిన ప్రారంభ గీతం “పసిడి మెరుంగుల తళతళలు” బాలాంత్రపు రజనీకాంతరావుతో కలిసి ఆమె పాడినదే.పెళ్ళికానుక (1998), బామ్మమాట బంగారుబాట (1990), ముద్దుల మనవరాలు, (1986), మంగమ్మ గారి మనవడు (1984), గడసరి అత్త సొగసరి కోడలు (1981), మట్టిలో మాణిక్యం (1971), పల్నాటి యుద్ధం, (1966), అంతస్తులు (1965), తోడు నీడ (1965), బొబ్బిలి యుద్ధం, వివాహ బంధం (1964), బాటసారి (1961).

# హైదరాబాద్ గణపతి భక్తి సమ్మేళనం

### -గంగమ్మ ఒడిలో నిమజ్జనం

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**



హైదరాబాద్ నగరం సాంస్కృతికంగా,చారిత్రకంగా విభిన్న సంప్రదాయాల పుట్టినిల్లు. ఇక్కడి పండుగలు హిందూ, ముస్లిం,క్రైస్తవ,సిక్కు సమాజాల కలయికతో ప్రత్యేక వైవిధ్యాన్ని సంతరించుకున్నాయి.ఆ పండుగల్లో గణేశ్ నవ రాత్రులు ప్రత్యేక స్థానం పొందాయి. దేశంలో గణపతి ఉత్సవాల ను సామూహికంగా జరపడం 1890 లలో లోకమాన్య తిలక్ మహారాష్ట్రలో ప్రారంభించారు.ఆయన ఉద్దేశ్యం హిందువులను ఒక వేదికపైకి తీసుకు వచ్చి స్వాతంత్ర్యోద్యమానికి సామూహిక శక్తిని సమకూర్చడం.ఆ ప్రభావం హైదరాబాద్ సహా దక్కన్ ప్రాంత మంతటికీ వ్యాపించింది.హైదరాబాద్ లో 1920ల నుంచే చిన్న స్థాయిలో గణపతి ఉత్సవాలు జరగడం ప్రారంభమై స్వాతంత్ర్యం తర్వాత మరింత విస్తరించాయి.1950-60లలో ట్యాంక్ బండ్ ప్రాంతం నిమజ్జనానికి ప్రధాన కేంద్రమైంది.1954లో ఖైరతాబాద్ గణపతి తొలిసారి ప్రతిష్ఠించ బడింది. 1954లో ఖైరతాబాదు కౌన్సిలరుగా ఉన్న సింగరి శంకరయ్య ఈ గణేశ్ ఉత్సవాలను నిర్వహించడం ప్రారంభించగా,ఒక అడుగు ఎత్తు విగ్రహంతో మొదలుపెట్టిన ఈ మహోత్సవ ప్రతీక కాలక్రమేణా 69 అడుగుల ఎత్తుకు చేరి హైదరాబాద్ మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా గణపతి ఉత్సవాల ప్రతీకగా మారింది.ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు ఖైరతాబాద్ గణపతిని దర్శించేందుకు తరలి వస్తారు.నవ రాత్రుల అనంతరం జరిగే నిమజ్జనం మహాసాంస్కృతిక ఉత్సవంగా మారింది. నగరంలోని వేలాది వీధి గణపతులు శోభాయాత్రల రూపంలో డ్రమ్స్, నృత్యాలు, భక్తి నినాదాలతో హుస్సేన్ సాగర్ వైపు చేరతాయి.ఈ యాత్రలో పాల్గొనే భక్తుల సంఖ్య 15 లక్షల నుండి 20 లక్షల వరకు చేరుతుంది.నిమజ్జన గణాంకాల పరంగా చూస్తే 1990లలో 20-25 వేల విగ్రహాలు నిమజ్జనం అయ్యేవి. 2000 నాటికి ఈ సంఖ్య 50 వేలు దాటింది.2010లలో సగటున 60 నుండి 75వేల విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి.2019లో 75,000 పైగా విగ్రహాలు ముంచబడ్డాయి.2023లో 74,450 విగ్రహాలు పోలీసుల పర్యవేక్షణలో నిమజ్జనం చేయ బడ్డాయి. వీటిలో 25,000-30,000 విగ్రహాలు ఒక్క హుస్సేన్‌సాగర్ సరస్సులోనే ముంచ బడ్డాయి.తెలంగాణలో గోదావరి నదిని గంగమ్మగా ఆరాధిస్తారు.గణపతి నిమజ్జనం అంటే గంగమ్మ ఒడిలో లీనమవడమే అని భావిస్తారు.కానీ హైదరాబాద్‌లో గోదావరి ప్రవహించక పోవడంతో హుస్సేన్ సాగర్,మూసీ నది,చెరువులను గంగమ్మ ప్రతిరూపాలుగా పరిగణిస్తారు.ముఖ్యంగా ట్యాంక్ బండ్ ప్రాంతంలోని నిమజ్జనాన్ని ప్రజలు "గంగమ్మ ఒడిలో గణపతి లీనమయ్యాడు" అని భావిస్తారు. ఇది ఆధ్యాత్మిక భావనకు ప్రతిబింబం.అయితే ఈ మహోత్సవానికి పర్యావరణ సవాళ్లు కూడానే వచ్చాయి. 1970ల వరకు మట్టి విగ్రహాలే ఉండేవి. కానీ ఆ తరువాత ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు విస్తృతమయ్యాయి.ఇవి సరస్సుల్లో తీవ్రమైన కాలుష్యానికి కారణమవుతున్నాయి. పరిశోధనల ప్రకారం నిమజ్జనాల సమయంలో హుస్సేన్ సాగర్‌లో హెవీ మెటల్స్, క్లోరైడ్లు, టోటల్ సాలిడ్స్ ప్రమాదకరంగా పెరుగుతున్నాయి. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం పర్యావరణహిత విగ్రహాలను ప్రోత్సహించడం, ప్రత్యేక నిమజ్జన కుంటలు నిర్మించడం వంటి చర్యలు చేపట్టింది. 2023లోనే 50కి పైగా నిమజ్జన కుంటలు ఏర్పాటు చేయ బడ్డాయి.హైదరాబాద్‌లో గణపతి నిమజ్జనం కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాదు, సామాజిక ఐక్యతకు ప్రతీక కూడా.హిందూ,ముస్లిం, క్రైస్తవులు కలసి ఈ యాత్రల్లో పాల్గొనడం, భక్తులకు నీటి పంపిణీ, సహాయం చేయడం సాధారణం.పలు చోట్ల ముస్లిం సోదరులే శోభాయాత్రలకు మద్దతుగా నిలుస్తారు.ఇలా చూస్తే హైదరాబాద్‌లో గణపతి నిమజ్జనం అనేది లోకమాన్య తిలక్ ప్రభావం, స్వాతంత్ర్యోద్యమం, సాంస్కృతిక ఐక్యత, భక్తి భావనల సమ్మేళనం.గోదావరి ప్రవహించకపోయినా హుస్సేన్ సాగర్‌ను గంగమ్మ ఒడిగా భావించి గణపతిని ముంచడం ఇక్కడి సంప్రదాయం.ఇది కేవలం ఆచారం మాత్రమే కాదు, ఆధ్యాత్మిక సమ్మేళనం - భక్తి, ప్రకృతి, ప్రజా సామూహికత కలయికగా నిలుస్తోంది.

# గెంటేసిన తల్లికి తిరిగి ఆశ్రయం



**చురకలు విలేకరి,జగిత్యాల, సెప్టెంబర్ 6 :** జగిత్యాల అర్బన్ మండలం దరూర్ గ్రామానికి చెందిన ఆనెగొళ్ల కిష్టమ్మ (75) అనే వృద్ధురాలిని ఆమె కొడుకు తిరుపతి,కోడలు పద్మలు 15 రోజుల కింద ఇంటినుంచి గెంటివేయగా భిక్షాటనతో జీవిస్తున్నానని జిల్లా సంక్షేమ అధికారికి ఫిర్యాదు చేసింది.ఈ మేరకు సఖీ కేంద్రంలో ఆశ్రయం కల్పించగా శనివారం ఆర్డీవో మధుసూదన్ ఆదేశాల మేరకు ఆమె కొడుకు,కోడలుకు ఏ.ఓ.వరందన్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ లు కౌన్సిలింగ్ ఇచ్చారు.కౌన్సిలింగ్ లో ఆ తల్లి తన పేరు మీద ఉన్న ఇళ్ళును ఆమె కోడలు మాయ మాటలు చెప్పి తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని నన్ను పోషించక ఇంటి నుంచి గెంటివేయగా బిక్షాటనతో జగిత్యాల పట్టణ రామాలయం ప్రాంతంలో జీవిస్తున్నట్లు రోదిస్తూ చెప్పింది.ఆ కొడుకు,కోడలుకు వయోవృద్ధులను నిరాదరిస్తే 6 నెలల జైలు శిక్ష తో పాటు జరిమాన విదిస్తారని,జిల్లా కలెక్టర్ కోడలు పేరిట మార్పిడి చేయించుకున్న ఇల్లును తిరిగి అత్త పేరిట పట్టా జారీ చేస్తారని ఏ ఓ.వరందన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సెలింగ్ తో స్పందించగా తిరిగి వారు ఆ తల్లిని ఆమె ఇంటిలోకి చేర్చి,కొడుకుకోడలుకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య,లు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 6 :** హైదరాబాద్ లోని శిల్ప కళా వేదికలో జరిగిన గురు పూజోత్సవ కార్యక్రమంలో డాక్టర్ నీలి వాసవికి ప్రభుత్వం అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు వాసవిని ఘనంగా సత్కరించారు.డాక్టర్ వాసవి గత 15 ఏళ్లుగా రసాయనశాస్త్రం సహాయ ఆచార్యురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.నిజామాబాద్ భూగర్భజలాలు, నేలపై ఘన వ్యర్థాలు, లీకేజీ ప్రభావం, సుస్థిరమైన నిర్వహణకు మార్గాలు అనే అంశంలో సిద్ధాంత వ్యాసం సమర్పించి తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందారు.ఘన వ్యర్థాల నిర్వహణ,నీటిపై వీటి దుష్ప్రభావాలు అనే శీర్షికపై పుస్తకాన్ని ప్రచురించారు.విద్యార్థుల అభ్యున్నతి లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఓవైపు బోధిస్తూనే డిగ్రీ అనంతరం భవిష్యత్తు కార్యాచరణ పై ప్రత్యేక సదస్సులతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఉత్తమ ఫలితాల సాధనకు కళాశాలలో ప్రత్యేక తరగతులు బోధించారు.విద్యార్థుల్లో అన్ని అంశాలపై ఆసక్తి పెంచేలా పరిశోధనల వైపు ప్రోత్సహించారు.వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడి పరిస్థితులపై అవగాహన కల్పించారు.సుస్థిర పర్యావరణం,ఎన్‌ఎస్ఎస్ భాగస్వామ్యంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీతను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలువ కుంట రామకృష్ణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలుపాలి



**చురకలు విలేకరి,రాయికల్, సెప్టెంబర్6 :** ఎంపీటీసీ స్థానాల వారిగా రూపొందించిన ఓటరు తుది జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని ఎంపీడీవో చిరంజీవి తెలిపారు.శనివారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబీతాను నోటీసు బోర్డుపై ప్రచురించారు.అభ్యంతరములు ఉన్న యెడల ఈనెల 6 నుండి 8వ తేదీ వరకు గ్రామ పంచాయతీలలో కానీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయం రాయికల్ యందు కానీ వ్రాతపూర్వకముగా అభ్యంతరములు సమర్పించినచో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.మొత్తం ఓట్లు - 39412,పురుషులు - 18554,స్త్రీలు-20858లు ఓట్లు కలిగి ఉన్నారని వివరించారు.ఓటరు ముసాయిదాపైన ఈనెల 8వ తేదీ సోమవారం ఉదయం 11.30గంటలకు రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పార్టీ ప్రతినిధులకు సమావేశం ఏర్పాటు చేసినట్లు సకాలంలో పార్టీ ప్రతినిధులు హాజరై సలహాలు అందించాలన్నారు.

## బీడీ కార్మికుల ఉపకార వేతనాల గడువు పొడగింపు

**-బీడీ కార్మికుల ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ జల్లా**

**చురకలు విలేకరి,జగిత్యాల,సెప్టెంబర్ 6 :** బీడీ కార్మికుల చదువుతున్న పిల్లలకు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ప్రోత్సాహక ఉపకార వేతనం తేదీ, ఆగస్టు 31 వరకు గడువు ముగిసిన, సెప్టెంబర్ 15 వరకు గడువును పొడిగించారని జగిత్యాల బీడీ కార్మికుల ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ జల్లా శనివారం నాడు విలేకరులకు వెల్లడించారు.ఈ అవకాశాన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు స్కూలు యజమాన్యాలు అందరి పిల్లలతో బీడీ స్కాలర్షిప్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు ఈ నెల 15వ తేదీ సెప్టెంబర్ 2025 చివరి తేదీగా పొడిగించినట్లు తెలియచేసి దరఖాస్తు చేసుకున్నట్లు అవగాహన కల్పించాలని సూచించారు. బీడీ కార్మికుల పిల్లలు దరఖాస్తు విద్యార్థి పాస్ మార్క్స్ మెమో, మార్కుల పట్టిక, ఆధార్ కార్డు. బ్యాంకు పాస్ బుక్, స్టూడెంట్ తండ్రి, ఆదాయ సర్టిఫికెట్ (ఇటీవల జారీ అయినది),తల్లి బీడీ కంపెనీ గుర్తింపు కార్డు, పిఎఫ్ కార్డు సమకూర్చు సిఎస్సి సెంటర్లలో ఆన్లైన్లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని స్కూలు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ లో స్కూల్ పేరు కనబడక ఉన్నట్లయితే వారు సిఎస్సి సెంటర్ ద్వారా లేక ఈ నెంబర్ కు వివరాలు స్కూలు వివరాలు తెలియజేసిన ఎన్ఎస్పి పోర్టల్ లో స్కూల్ కనబడే లాగా ఆన్లైన్లో దరఖాస్తు త్వరగా చేసుకొనే లాగా సహకరించాలని డాక్టర్ శ్రీకాంత్ జిల్లా సూచించారు.

## డ్రాఫ్ట్ ఓటర్ జాబితాల ప్రదర్శన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,సెప్టెంబర్ 6 :** మెట్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషనర్, హైదరాబాద్ మరియు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల ప్రకారం ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ గురించి మండలంలోని 23 గ్రామాల డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను మరియు పోలింగ్ స్టేషన్ లను మండల కార్యాలయంలో ప్రదర్శించినట్లు ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.మండలంలోని 23 గ్రామ పంచాయితీలకు సంబందించి 36,866 మంది ఓటర్లు ఉండగా పురుషుల ఓట్లు 17227,మహిళల ఓట్లు 19638, ఇతరులు 1 ఉన్నట్లుగా అధికారులు తెలుపగా ఈ మేరకు నోటీస్ బోర్డుపై ప్రచురించిన జాబితాల అభ్యంతరాలపై 8వ తేదీ సోమవారం మండల పరిషత్ కార్యలయంలో అన్ని రాజకీయ పార్టీ అద్యక్షులు, ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులతో సమావేశం కలదని ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 6 :** వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.శనివారం జగిత్యాల జిల్లాలోని మెట్ పల్లిలోని వట్టి వాగు వద్ద నిమజ్జన ఏర్పాట్లను మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదన గుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన రోడ్లు

**-గుంతలు కన్పించక ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, సెప్టెంబర్ 6 :** జగిత్యాల జిల్లా కథలాపూర్ భీమారం మండలాల నుంచి జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు,భీమారం నుండి కాచారం,భీమారం నుండి వెంకట్రావుపేట్,వెంకట్రావుపేట్ నుండి జగిత్యాల వెళ్లే దారులు గుంతలుగా ఏర్పడి , రోడ్డు ఉపరితలం దెబ్బతిని, లోతైన గుంతలు ఏర్పడ్డాయి. దీనివల్ల వాహనదారులు ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, ప్రమాదాలు జరిగే ఎక్కువగా అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షాకాలంలో గుంతలలో నీరు చేరి, పంచాయతీరాజ్ రోడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుంది. జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గం వ్యవసాయ పనుల సమయం కావడం వలన దాన్యం వేసుకుని వెళ్లే ట్రాక్టర్ లారీలు రోడ్డు వెంబడి వెళ్లాలనుకున్న ఇబ్బందిగా ఉంది అంటూ స్థానిక రైతులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయం అయితే వాహనదారులు ఈ గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా అంబేద్కర్ సంఘం కన్వీనర్ బంగారు దీపక్ అన్నారు. ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలి

**-ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 6 :** మహిళలు ఆర్థికంగా స్వశక్తితో ఎదగాలి అని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ అన్నారు. కమాన్ పూర్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్ కమాన్ పూర్ మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఏం సి మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్ పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వైనాల రాజు,అన్వర్ మాట్లాడుతూ.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మహిళలను చిన్న చూపు చూసిందని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్ తో పాటు మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడం కోసం పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను ఇవ్వడం, ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలను సైతం అప్పగించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ధనలక్ష్మి, మండల కోఆర్డినేటర్ కుమ్మరి సవిత, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, మండల తాసిల్దార్ వాసంతి, ఎంపీడీవో లలిత, కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ, ఇనగంటి రామారావు, కిషన్ రెడ్డి, అంబీర్ శ్రీనివాస్, అబ్దుల్ రఫీక్, లల్లు, నల్లెల్లి శంకర్ పటేల్, మల్యాల మహేష్,నగునూరి నర్సయ్య, ఇనగంటి ప్రభాకర్ రావు చాట్ల గట్టయ్య గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 06 :** ఉపాధ్యాయుల దినోత్సవము పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా గా అవార్డు ను గట్టు నాగరాజు, మంజు బిన్నీ లు అందుకున్నారు. వీరు వీణవంక మండల కేంద్రంలోనీ ప్రైవేట్ పాఠశాల కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఉపాధ్యాయులు గా పనిచేస్తున్నారు.వీరికి అవార్డు రావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్, పాఠశాల సిబ్బంది, పలువురు అభినందించారు.

## ఆర్టిసి బస్సు ఢీకొని యువకుడి మృతి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 6 :** జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణ కేంద్రంలో శనివారం విషాదం చోటు చేసుకుంది. మెట్పల్లి మండలం వేంపేట గ్రామంలో ఆర్టిసి బస్సు బైక్పై వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన దుంపల రాజు(28) అనే వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెట్పల్లి. ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

## భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,సెప్టెంబర్ 6 :** భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు.ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తులు, సాదా బైనామాల వరఖాస్తులను త్వరగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 6 :** కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తిందని,యూరియా కొరతపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు చౌకబారు విమర్శలు చేస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మెట్పల్లి సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి ధ్వజమెత్తారు. టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు ఆయన శనివారం మెట్ పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ఓర్వలేకే ఎరువుల కేటాయింపుల్లో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిస్తోందని మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలో యూరియా కొరత సృష్టించి, రైతాంగాన్ని ఆందోళనకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తేలిపోయిందన్నారు.అలాగే ప్రతికూల పరిస్థితులలో సైతం మండలంలోని రైతులను ఆదుకుంటున్నానని, యూరియా పంపిణీ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక సహకార సంఘ సమన్వయంతో చిన్న,పెద్ద రైతులందరికీ సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

## ఫోటో కొట్టు ప్రైజ్ పట్టు కార్యక్రమానికి విశేష స్పందన

**చురకలు విలేకరి, మెట్‌పల్లి, సెప్టెంబర్ 6 :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో కొట్టు ప్రైజ్ పట్టు అనే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఉత్తమ వినాయక మండపంగా ఎంపికైన యువజన సంఘాలకు అందజేసిన ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ మెమోంటోలు అందించారు.మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంతో పాటు మెట్ పల్లి, కోరుట్ల పట్టణాలలో ఉత్తమ మండపాల 2025 అవార్డులను అందించారు.ఈసందర్భంగా అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి వినాయక మండపంలో ఎంపిక చేయడానికి ముఖ్య కారణం పూర్తిగా సహజ సిద్ధంగా ప్రకృతితో పర్యావరణాన్ని కాపాడాలని మట్టి గణపతులను పూజించాలని నినాదంతో ముందుకెళ్లాలని ఆయన అన్నారు.

# వెళ్లిరా గణపయ్య,,,,,మళ్ళీరా గణపయ్య,,,,,,



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 06 :** తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న వినాయకుని శోభయాత్ర కన్నుల పండుగగా సాగింది.ఎల్లారెడ్డిపేట గిద్ద చెరువులో గణపయ్యను సాంప్రదాయ బద్ధంగా నిమజ్జనం కార్యక్రమాలు కొనసాగాయి.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వాడవాడలా వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను లక్షల్లో ఖర్చుచేసి కొనుగోలు చేసుకొని తెచ్చి మంట పాలను చూడ ముచ్చటగా రంగురంగుల విద్యుత్ దీపాలతో పూలతో ఏర్పాటు చేశారు.9 రోజులపాటు ఉదయం సాయంకాలం స్థానిక పూజారులు బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద శర్మ రాచర్ల హనుమాన్ల శర్మ గుండయ్యశర్మ,ఉమా శంకర్ పంతులు చేత ప్రత్యేక పూజలు చేయించారు.మంటపాల వద్ద కుంకుమ పూజలు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో నిర్వహించారు,రఘుకుల తిలకరారా,,, అనే కోలాటపాటలతో పెద్ద ఎత్తున ఎన్నడులేని విదంగా కళాకారులతో కోలాట ప్రదర్శనలు మంటపాల వద్ద నిర్వాహకులు ఇప్పించారు.లడ్డు వేలం పాటలు పెద్ద ఎత్తున నిర్వహించారు, తొమ్మిదిరోజులపాటు పూజలు అందు కున్న వినాయక శోభయాత్రను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్ర వారం సాయంత్రం నుండే ప్రారంభమై శనివారం వరకు సాగింది ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గిద్ద చెరువు ప్రాంతంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.వెళ్లిరా గణపయ్య,,,,, మళ్ళీరా గణపయ్య,,,,,, అంటూ భక్తులు నిమజ్జనం చేస్తూ గణపయ్యను వేడుకున్నారు.కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు మండల అధికారులు నవరాత్రుల సందర్భంగా వివిధ మంట పాలను సందర్శించి వినాయకులను దర్శించుకుని అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తొమ్మిది రోజులపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్ఐ రాహుల్ రెడ్డి మోతిరాంలు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతం గా నిర్వహించారు.

# ఎల్లారెడ్డిపేట మరిమడ్ల రహదారిపై బస్ బైక్ ఢీ

## -వీర్ణపల్లికి చెందిన యువకుడికి తీవ్ర గాయాలు





**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 06 :** ఎల్లారెడ్డిపేట మరిమడ్ల రహదారిలో కంచర్ల గ్రామ సమీపంలో ఆర్ టి సి బస్ బైక్ డి కొన్నాయి.ఈ ప్రమాదంలో వీర్నపల్లి మండల కేంద్రా నికి చెందిన భూత వినోద్ తీవ్రంగా గాయపడ్డాడు.ఎల్లారెడ్డిపేట నుండి వీర్ణపల్లికి వెళుతున్న ఆర్టీసీ బస్ వీర్న పల్లి నుండి ఎల్లారెడ్డి పేట కు వెళ్తున్న బూత వినోద్ అనే యువకుడి బైక్ ఎదురెదురుగా ఢీ కొన్న సంఘటనలో భూత వినోద్ తీవ్రంగా గాయపడ్డగా క్షతగాత్రుడిని వెంటనే ఎల్లారెడ్డిపేట లోని అశ్విని ఆసుపత్రికి తరలించారు. వినోద్ ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య,ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల్కర్ శ్రీనివాస్, బండారి బాల్రెడ్డి,ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,కంచర్ల దేవరాజు, వీర్నపల్లి మాజీ ఎంపీటీసీ అరుణ్ అక్కడే ఉన్న వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత శ్రీనివాస్‌ను వారు పరామర్శించారు. క్షతగాత్రుడు భూత వినోద్ కు మెరుగైన వైద్యం అందించాలని వారు డాక్టర్లను కోరారు.

# వినాయక యూత్ ఆధ్వర్యంలో లక్కీడ్రా విజేతలకు బహుమతులు అందజేత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 06 :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో డివిజన్ అలుగునూర్ లోని పెద్దమ్మ వాడలో శుక్రవారం వినాయక యూత్ వారి ఆధ్వర్యంలో విఘ్నేశ్వర మండపం వద్ద తొమ్మిది రోజులు నిర్వహించినటువంటి లక్కీ డ్రా తీయడం జరిగింది.మొదటి బహుమతి కూపన్ పోరండ్ల సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి గారు తీశారు ,మొదటి బహుమతిగా బైరి ఆరుషి కూపన్ నెంబర్ 850 రావడం జరిగింది. వీరికి మొదటి బహుమతిగా వాషింగ్ మెషిన్ అందజేయడం జరిగింది, రెండవ డ్రా కూపన్ కాల్వ మల్లేశం గారు తీశారు, రెండో బహుమతి పంతంగి రవి కూపన్ నెంబర్ 296 రావడం జరిగింది. వీరికి రెండో బహుమతిగా ఎలక్ట్రికల్ ఇండక్షన్ స్టవ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక యూత్ సభ్యులు చౌదరి పరశురాములు, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పంతంగి రవి, గడ్డం అనిల్, పుట్ట రవి, కొమ్మ అనిల్, గడ్డం అరవింద్, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానంతరం నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి గణనాథుని నిమజ్జన కార్యక్రమం రంగరంగ వైభవంగా చేయడం జరిగింది, తర్వాత గణనాథుని గంగమ్మ ఒడిలోకి చేర్చడం జరిగింది.

# రిజర్వాయర్‌పై మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు కృషి చేస్తా



## -ఆర్ జి 3 జిఎం. నరేంద్ర సుధాకర్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 6 :** కమాన్‌పూర్ మండలం లోని గుండారం రిజర్వాయర్ ను మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఆర్ జి త్రీ జి ఎం నరేంద్ర సుధాకర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి గణపతి నిమజ్జనం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిఎంలు నరేంద్ర సుధాకర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరయ్యారు.సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జనాన్ని ఆయన స్వయంగా గుం డారం రిజర్వాయర్లో చేశారు. గుండారం రిజర్వాయర్‌ను మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేయాలని గుండారం గ్రామానికి చెందిన జబ్బర్ ఖాన్ జిఎం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో సింగరేణి సి అండ్ ఎండి బల బలరాం నాయక్ కు సైతం మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని జిఎం దృష్టికి తీసుకెళ్లారు. మినీ ట్యాంక్బండ్ గా మార్చేందుకు సి అండ్ ఎండి ద్వారా ఫైల్ రావడం జరిగిందని దాని పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. అన్ని విధాల గుండారం రిజర్వాయర్ ఏర్పాటుకు తమ శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ట్యాంక్ బండి ఏర్పాటు చేస్తే చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రాంతం గా ఉంటుందని జబ్బర్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎజిఎం కొలిపాక నాగేశ్వరావు, కోలా హలో శ్రీనివాస్ గౌడ్, గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేసిన ఎంపీ బండి సంజయ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 06 :** ఎల్లారెడ్డి పేట మండలంలోని పలు గ్రామాలలోని కుల సంఘ భవన నిర్మాణాలకు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిధులు మంజూరు చేసినట్లు ఎల్లారెడ్డిపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనానికి 10 లక్షలు, బండ లింగంపల్లి ఎస్సీ కమ్యూనిటీ భవనానికి 5 లక్షలు ,బోప్పాపూర్ ఎస్సీ కమ్యూనిటీ భవనానికి 5 లక్షలు, వెంకటాపూర్ ముదిరాజ్ కమ్యూనిటీ భవనాలకు 5 లక్షలు, రాజన్నపేట విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనానికి 5లక్షల వంతున నిధులను ఎంపీ బండి సంజయ్ నిధులు మంజూరు చేసినట్లు మండల బీజేపీ అధ్యక్షుడు తెలిపారు.మండలంలోని పలు కుల సంఘాలకు 30 లక్షలు మంజూరు చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కుఎల్లారెడ్డి పేట బీజేపీ మండల శాఖ తరఫున రేపాక రామచంద్రారెడ్డిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వినాయక మండపం వద్ద అగ్నిప్రమాదం



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 06 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో వినాయక మండపం వద్ద అగ్ని ప్రమాదం జరిగింది.సౌండ్ బాక్సులు తదితర వస్తువులు దగ్నం కావడం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన చేరుకొని ప్రమాద వశస్తు అగ్నిప్రమాదం లో వస్తువులు దగ్నం అయినాయా.. లేదా ఎవరైనా నిప్పు అంటించారా.. అని తెలియాలని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.ఉత్సవ కమిటీ వారి ఫిర్యాదు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 6 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కంఫర్మర్ పాఠశాలలో డాక్టర్ సరేపల్లి రాధాకుషన్ 137వ జయంతి వేడుకలను ఘనంగా పనుపుకోవడం జరిగింది. పిల్లలు ఉపాధ్యాయులుగా మారి పాఠలను భోదించడం జరిగింది.రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు ల ర్పించార పాఠశాల ప్రతిపాల్ విజయ్ కుమార్ సౌమ్య మాట్లాడుతు. డెక్టర్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి అంచెలంచెలుగ ఎదురుగూ దేశంలో ఉన్నతమైన రాష్ట్రపతి పదవి అలంకరించిఆ పదవికి వన్నె తెచ్చారూ అని పేర్కొన్నారు.ఆయన సేనలు మరువరేవం కొనియడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని అన్నారు. మనదేశంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది, పిల్లలు సాంస్కృతిక కార్య క్రమలతో అలరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు పర్వీన్, వహిద, మౌనిక, సంధ్య, బాత్కు, లక్ష్మి, శిరీష, విజయలక్ష్మి, రనకి, స్పందం, పహనాజ్ నేగం . చంద్రలేఖ, శర్య, రవిందర్, కుమార్ పాల్గొన్నారు.

# బంగారం చోరీ చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

**-చాకచక్యంగా పట్టుకున్న పోలీసులకు రివార్డులు అందించారు**
**-హుజురాబాద్ ఏసిపి మాధవి**




**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 06 :** జల్సాలకు అలవాటు పడి పేకాట ఆడుతూ బాగా నష్టపోయి వీణవంక మండలం తో పాటు మొత్తం ఐదు చోట్లా బంగారం ఆభరణాలు దొంగతానాలు చేస్తూ పోలీసులకు పెట్రోలింగ్ లో పట్టుబడిన సంఘటన వీణవంక మండలం లో చోటు చేసుకుంది.హుజూరాబాద్ ఏసీపీ మాధవి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని కోర్కల్ గ్రామానికి చెందిన కొలిపాక రవి పోలీస్ పెట్రోలింగ్ లో భాగంగా పట్టుకున్నామని తెలిపారు.వీణవంక మండలం లోని మామిడాలపల్లి, దేశాయిపల్లి, చల్లూరు, జమ్మికుంట లోని కొత్తపల్లి,మాన కొండూర్ లోని అన్నారం లలో ని వృద్ధులపై ఇతడు టార్గెట్ చేస్తూ.. దొంగ తనాలకు పాల్పడినట్లు తెలిపారు.మొత్తం కలిపి 14 తులాల బంగారం చోరీ చేసినట్టు తెలిపారు.సుల్తానాబాద్ లోని ముత్తుట్ పిన్ కేర్ పెట్టినట్లు తెలిపారు.ఇందులో ప్రస్తుతం1 1తులాలు రికవరి చేశామని,మిగతా బంగారంలో కొంత మహారాష్ట్ర లోగుర్తు తెలియని వ్యక్తి కి అమ్మినట్లు తెలిపారు.ప్రజలు అప్రమత్తం గా ఉండాలని,అనుమానితులుగా వ్యక్తులు గ్రామాలలో తిరుగుతే వెంటనే పోలీసో సమాచారం ఇవ్వాలని సూచించారు.ఏసీపీ వెంట జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీ నారాయణ,ఎస్సై తిరుపతి ఉన్నారు.చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బందికి రివార్డ్లు అందించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 6 :** గురువులు చూపే మార్గమే విద్యార్థుల భవిష్యత్తు ఉందనిక్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలోని ప్రగతి విద్యా సంస్థల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ టీచర్ అంటే కేవలం బోధించే వ్యక్తి కాదు. వారు జ్ఞానం పంచేవారు, విలువలు నేర్పేవారు, సమాజానికి మంచి పౌరులను తయారు చేసే శిల్పులు.ఒక గురువు చేతిలో విద్యార్థి భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. మనందరం జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా,దానికి మూలం మన గురువులు. వారు క్రమశిక్షణ, కృషి, నీతి మార్గం చూపించారు. గురువుల స్థానం దేవుని కన్నా గొప్పది అనే నానుడి వృథా కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు.ఈ సందర్భంలో లయన్స్ క్లబ్ తరపున మన గురువులందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాము.మీరందరూ విద్యారంగం లో చేసిన సేవలు మరువలేనివి.ఈ సన్మానం ఒక గుర్తింపు మాత్రమే, కానీ మీ సేవలకు మా తరుపున మీకు




గౌరవం, కృతజ్ఞతలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రగతి విద్యాసంస్థల కరెస్పాండెంట్, క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి,క్లబ్ డైరెక్టర్,టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ప్రగతి స్కూల్ డైరెక్టర్ మిరియాల నాగరాజకుమారి, లక్ష్మా రెడ్డి, ప్రిన్సిపల్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కవితను కలిసిన బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు హరిప్రసాద్

**చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్ 06 :** హైదరాబాదులో తెలంగాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ను కలిసిన బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఇతర నాయకులు వారిని కలిసి మద్దతు ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. బిసి ఉద్యమ బలోపేతం మరియు నలబై రెండు శాతం రిజర్వేషన్ పైన మరింత తీవ్రస్థాయిలో ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచాలని బిసి రిజర్వేషన్ అమలు కోసం జాగృతి మరియు యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా భవిష్యత్తు



లొ అనేక కార్యక్రమల రూపకల్పన జరుగుతుందని వారు అన్నారు.రానున్న రోజులలో తెలంగాణ జాగృతి, మరియు యునైటెడ్ పూలే ఫ్రంట్ చేసే ప్రతి ఉద్యమాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకుపోవాలని 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం బిసిలను,బిసి సంఘం నాయకులను మేధావులను,ఇతర ప్రజా సంఘాలను,కలుపుక విస్తృతమైన ప్రజా జాగరణ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ఉద్యమాన్ని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని కవితక్క సూచన చేయడం జరిగింది. ప్రతి ఉద్యమానికి కరీంనగర్ జిల్లా ఆయువు పట్టు అలాంటి కరీంనగర్ జిల్లాకు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలని వారు కోరడం జరిగింది. ప్రస్తుత పరిస్థితులలో జాగృతి కార్యకర్తలు కానీ, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులకు నేను అండగా ఉంటానని వారు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ధైర్యంగా ముందుకు పోవాలని వారు అన్నారు.బిసి ఉద్యమం బలోపేతం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కవితక్క భవిష్యత్ లో ఎలాంటి నిర్ణయం తీసుకున్న వారికి తమ సంపూర్ణ మద్దతు కవితక్కే ఉంటుందని గుంజపడుగు హరిప్రసాద్ ఆమెకు తెలియచేయడం జరిగింది.

# నాస్తిక్ వెంకన్న వర్ధంతి సభను విజయవంతం చేయండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, సెప్టెంబర్ 6 :** కళాకారుడు నాస్తిక్ వెంకన్న ఐదో వర్ధంతి సభ ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించడం జరుగుతుందని మానవ వికాస వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు పొనగంటి రాజనర్సు, జిల్లా అధ్యక్షులు జూలమోహన్లు ఒక ప్రకటనలో కోరారు. ఈ



వర్ధంతి సభకు మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షులు బి. సాంబశివరావు, హనుమంతరావు, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రొంటాల బిక్షయ్య లతో పాటు తదితరులు హాజరు కాలినట్లు తెలియజేశారు. ఈ వర్ధంతి సభకు కళాకారులు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## జాతీయ మాలమహానాడు అసెంబ్లీ నియోజవర్గ ఇంచార్జీల నియామకం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 06 :** జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా అసెంబ్లీ(4) మాల మహానాడు ఇంచార్జీలను రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ గారి ఆదేశాలను అనుసరించి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ నియామకం చేయడం జరిగింది. నూతనంగా నియమించిన ఇంచార్జి బాధ్యులు వారి నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడిని తేదీ:08.09.2025న, ఉదయం 9గంటలకు,రాష్ట్ర కమిటి పిలుపు మేరకు క్యాంపు కార్యాలయ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయుటకు మాలలు పెద్దయెత్తున పాల్గొనుటకు కృషి చేయాలని కోరుతూ పిలుపు ఇవడమైనది.నియోజవరం. ఇంచార్జి 1)కరీంనగర్.ఇరుకుల్ల యదగిరి, 2)చొప్పదండి కునమల్ల చంద్రయ్య,3)మానకొండూర్ లింగం కుమార్ 4)హుజురాబాద్.జూపాల శ్రీనివాస్.లను నియమించడమైనది.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు,జిల్లా నాయకుడు దామెర సత్యం, బొల్లం వెంకటస్వామి,పల్నాటి చంద్రయ్య,రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎన్పిడిసిల్ అసోసియేషన్ కంపెనీ సెక్రటరీగా దిలీప్ కుమార్



**చురకలు ప్రతినిధి,వరంగల్ సెప్టెంబర్ 06 :** వరంగల్ ఉమ్మడి జిల్లా తొర్రూర్ ప్రాంతానికి చెందిన మడిపెద్ది దిలీప్ కుమార్ టి జి ఎన్ పి డి సి ఎల్ ఏ ఈ కంపెనీ సెక్రటరీ గా ఎన్నికయ్యారు. ఈనెల రెండవ తేదీన స్టేట్ వారిగా నాలుగు కంపెనీల ఎన్నికలు జరగగా శుక్రవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో టీజీడీసీఎల్ కంపెనీ సెక్రటరీగా మడిపెద్ది దిలీప్ కుమార్ విజయం సాధించారు ఇతను ప్రస్తుతం గొర్రెకుంట ఏఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా నవీన్ జగిత్యాల ఏఈగా,జాయింట్ సెక్రటరీ గా సిహెచ్ నవీన్ నయీమ్ నగర్ ఏఈగా ప్రస్తుతం పని చేస్తున్నారు. వీరికి ఏఈలు అధికారులు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెండు గ్రామాల్లో యూరియా పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 6 :** పాలకుర్తి మండలం లోని ఈసాలా తక్కల్లపల్లి మరియు పాలకుర్తి రైతులకు 15 టన్నులు యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కేంద్రం నందు జయ్యారం క్లస్టర్ ఏఈఓ ఎం .యోజన సన్న చిన్న కారు రైతులకు యూరియా సాఫీగా పంపిణీ చేయడం జరిగింది.333 బ్యాగులు రాగా రైతులను వరుస క్రమంలో నిల్చోబెట్టి సాయంత్రం వరకు 162 మందికి నేడు పంపిణీ చేశాము మరియు 75 బాటిల్స్ నానో యూరియా రైతులకు అందించడం జరిగింది ఇట్టి పంపిణ ప్రక్రియను ఏఓ బండి ప్రమోద్ కుమార్ పర్యవేక్షించారు.మన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష ,నానో యూరియా కంపెనీ వాళ్ళతో మాట్లాడి %=o%:75/- ధర తగ్గించి, రూపాయలు150 /- అర లీటర్ కే బాటిల్ నానో యూరియానులి (అసలు మార్కెట్ ధర రూపాయలు 225/-) రైతులకు ఇప్పించుటకు ఏర్పాటు చేశారు కావున నానో యూరియా ను విధిగా ఎకరానికి ఒకటి నుండి రెండు బాటిల్స్ భూమి స్థితిని బట్టి నీటి తో కలిపి ఎకరా వరి, పత్తి మరియు ఇతర అన్ని రకాల పంటల పై బాగా తడిచేటట్లు పిచికారి చేసుకొని అధిక దిగుబడులు పొందాలని కోరారు.

# ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారం అందుకున్న ఓసిపి-1

**-అభినందించిన ఆర్.జి, జి.ఎం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 6 :** 2023-24 సంవత్సరానికి కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ నిర్వహించిన జాతీయ గనుల స్టార్ రేటింగ్ లో భాగంగా రామగుండం-3 ఏరియా లోని సింగరేణి సంస్థ ఓసిపి-1 ఉపరితల గని ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారానికి ఎంపికైనది.ఇట్టి పురస్కారాన్ని సెప్టెంబరు 4వ తేదీన ముంబాయిలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా గని తరఫున ఓసిపి-1 మేనేజర్ రావులపాపయ్య స్వీకరించారు. దీనిని పురస్కరించుకొని శనివారం జి.యం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇట్టి పురస్కారాన్ని ఓసిపి-1 అధికారులు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావుకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఓసిపి-1 ఉపరితల గని వరుసగ రెండవ సారి ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారం సాధించినందుకు అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ఈ పురస్కారం సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతీ ఒక్కరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు చక్కని పనితీరును కనబరిచి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ రావుల పాపయ్య, పర్యావరణ అధికారి కిషన్, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్, అధికారులు అశోక్ కుమార్, రమేష్, నజీర్ అహ్మద్, ఫణీంద్ర తదితరులు ఉన్నారు.

# గణేష్ నిమజ్జనానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 6 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం గోదారి వద్ద గణేష్ నిమజ్జనానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు అని అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతర్గాం మండలంలో ని గోదావరి నదిలో 254 గణనాథులను నిమజ్జనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీనికి గాను సహకరించిన డాక్టర్ ఉదయ్ కిరణ్ ఎంపీడీవో వేణు ఎస్సై వెంకటస్వామి ఎలక్ట్రిసిటీ శంకర్ లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ రవి ఏపీఓ రమేష్ ఏఈపిఆర్ రాజ్ కుమార్ వివేక్ నాయక్ తహసిల్దార్ తిరుపతి మండల పంచాయతీ సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది సమ్మక్క సారలమ్మ కమిటీ చైర్మన్ హనుమాన్ రెడ్డి మండల ఎన్ఎస్ఈ అధ్యక్షుడు ప్రశాంత్ వివిధ శాఖల అధికారులు 8 మంది గజ ఈతగాళ్లు హైడ్రా సిబ్బంది ఉత్సవ కమిటీ సభ్యులు భక్తి తో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ నిద్ర ఆహారాలు లేకుండా తమ వంతుగా గణేష్ నిమజ్జనంలో పాల్గొన్నారు.

# ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**-కెసిఆర్‌తో పాటు కేటీఆర్, హరీష్ రావులను కలిసిన కౌశిక్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 6 :**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లి లోని కెసిఆర్ ఫామ్ హౌస్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే మాజీమంత్రి హరీష్ రావును కలిశారు.ఈ సందర్భం గా కేటీఆర్ హరీష్ రావులతో దిగిన ఫోటోను కౌశిక్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. కల్వకుంట్ల కవిత విమర్శలు చేసిన అనంతరం రెండు రోజులకు రాజకీయ వేడి పూర్తిగా చల్లారింది.బిఆర్ఎస్ నేతలు ఎవరు కవిత వైపు వెళ్లలేదు.మాజీ మంత్రి హరీష్ రావు కూడా తన లండన్ పర్యటనను ముగించుకొని వచ్చి ఫామ్ హౌస్ లో కెసిఆర్ ను కలిశారు. కాగా కౌశిక్.. కేటీఆర్ హరీష్ రావులను ఉద్దేశించి.. "దార్శనికతతో ముందుకు వెళ్తున్నారు.. కార్యాచరణలో స్ఫూర్తిదాయకంగా ఉన్నారు.. మీ ద్వారా తెలంగాణ భవిష్యత్తును ఎవరు ఆపలేరు.." అనే వ్యాఖ్యానాన్ని జత చేశారు. సోషల్ మీడియాలో ఆయన ట్వీట్ వైరల్ గా మారింది.

# దొరికిన పర్స్ బాధితునికి అందించిన 1 టౌన్ పోలీసులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 6 :** గోదావరిఖనిలోని గాంధీ చౌక్ వద్ద పోగొట్టుకున్న పర్స్ ను శనివారం బాధితునికి క్షేమంగా అందజేసినట్లు గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి తెలిపారు. గాంధీ చౌక్ వద్ద శుక్రవారం రాత్రి గణేష్ నిమజ్జనం విధులలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ సతీష్ - 4552 కి రోడ్ పై పర్స్ దొరకగా అందులో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా వివరాలు తెలుసుకొని ఫోన్ ద్వారా సమాచారం అందించి పోలీస్ స్టేషన్ పిలిపించి ఆధార్ కార్డు ఆధారంగా చెక్ చేసి పర్స్ లోని 1500 నగదు, ఆధార్, బ్యాంకు కార్డ్స్, డ్రైవింగ్ లైసెన్స్ లను శ్రవణ్ కుమార్, కాకతీయ నగర్ కి అప్పగించినట్లు సీఐ తెలిపారు. సీఐ కానిస్టేబుల్ సతీష్ ని ప్రత్యేకంగా అభినందించారు.




## శ్రీ ఆది వరహా స్వామిని దర్శించుకున్న పిఆర్ఈసీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 6 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరాహ స్వామిని కుటుంబ సమేతంగా ఇంజనీరింగ్ ఆఫ్ చీఫ్ పంచాయతీరాజ్ ఎన్ అశోక్ శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయనను పూర్ణకుంభావిషేకంతో పురోహితులు రామానుజన్ తదితరులు వేదమంత్రాలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి వద్ద అభిషేకం నిర్వహించి పూజలు నిర్వహించారు.సందర్భంగా ఆయనను కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ ఆలయ ఈవో కాంతారెడ్డి ఆయనను శాలువాతో సత్కరించిశ్రీ ఆదివార స్వామి ప్రతిమను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ చక్రవర్తి,ఈ ఈ గిరీష్ బాబు, జగదీష్, లల్లు,బొజ్జ సతీష్,నల్లెల్లి శంకర్ పటేల్,చింతపండు మధు పాల్గొన్నారు.

## ఆదివారహస్వామి రోడ్డు మంజూరు చేయండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 6 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహస్వామి గుడికి వెళ్లే రోడ్డుకు నిధులు విడుదల చేయాలని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు మరియు ఆలయ ఈవో కాంత రెడ్డి ఇంజనీరింగ్ ఆఫ్ చీఫ్ పంచాయతీరాజ్ ఎన్ అశోక్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఆయన కమాన్ పూర్ శ్రీ ఆదివారహ స్వామి దర్శనానికి వచ్చిన సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ రోడ్డు అసంపూర్తిగా మిగిలిపోయిందని 20 ఫీట్ల రోడ్డు వెడల్పుతో 40 లక్షల రూపాయలు విడుదల చేయాలని ఆ వినోద్ పత్రంలో కోరారు. ఆయన దీనికి గాను స్పందించి వెంటనే ఈస్టిమేట్ వేయాలని ఎస్ ఈ చక్రవర్తి ఈఈ గిరీష్ బాబు ఏఈ జగదీష్ లను కోరారు. ఆయన వెంట లల్లు, బొజ్జ సతీష్, నల్లెల్లి శంకర్ పటేల్, చింతపండు మధు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఉత్తమ ర్యాంకర్‌కు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 06 :** ఆల్ ఇండియా నీట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 96487, స్టేట్ ర్యాంక్ 1456 సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచిన మండల కేంద్రానికి చెందిన అరిగే అవినాష్ కు ఆక్స్ఫర్డ్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ అవినాష్ ఒకటవ తరగతి నుండి 10 వ తరగతి వరకు ప్రథమ స్థానంలోనే నిలుస్తూ విద్యార్థులకు మార్గదర్శి గా నిలిచాడన్నారు. అవినాష్ తమ పాఠశాల విద్యార్థి కావడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మజ, కరస్పాండెంట్ సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు చేపూరి కిషన్, శాత్రబోయిన దేవరాజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేసిన కలెక్టర్**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 06 :** నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం అవుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,రెవెన్యూ శాఖ ప్రభుత్వం లో చాలా కీలకమని, ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు పట్టా భూముల రికార్డుల నిర్వహణ,ప్రజలకు అవసర మైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయ తీలకు గ్రామపాలన అధికారు లను ప్రభుత్వం నియమించిందని, వీరు క్షేత్రస్థాయిలో ప్రజలకు నిబంధనల ప్రకారం మెరుగైన సేవలు అందిం చాలని,ఎక్కడా అవకతవకలకు పాల్ప డటానికి వీలు లేదని స్పష్టం చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ పాలన అధికారుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తామని వివరించారు. 3 సంవత్స రాల తర్వాత రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏ, జూనియర్ అసిస్టెంట్లు తిరిగి మాతృశాఖ(రెవెన్యూ) రావడం జరుగు తుందని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి , జీ.పి.ఓ. లు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గణనాథులు

**-ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అడ్లూరి**





**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 6 :** ధర్మపురి పట్టణంతో పాటు మీద గ్రామాలలో 11 రోజుల పాటు పూజలందుకున్న గణనాథులను శనివారం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. వివిధ వాహనాలపై స్వామి వారిలను ఆసీనులు చేసి వాహనాలు అందంగా అలంకరించి ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ గోదావరి నదికి తీసుకువచ్చి వినాయకులను నిమజ్జనం చేశారు. వివిధ వినాయక అలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి. మున్సిపల్ పక్షాన గోదావరి తీరంలో నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు సౌకర్యం కల్పించారు. అదేవిధంగా రాయపట్నం గోదావరి వద్ద క్రేన్‌లు ఏర్పాటు నిమజ్జనం చేశారు. ధర్మపురి తహశీల్దార్ ఎరు కొండ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు ఏర్పాట్లు పర్యవేక్షిం చారు. ధర్మపురి సిఐ రాంనర్సిం హారెడ్డి నేతృత్వంలో ఎస్ఐలు ఉదయ్ కుమార్,రవీందర్‌లు కట్టు దట్టమైన భద్రతా కల్పించారు.

**భక్తులకు ఇబ్బంది లేకుండా నిమజ్జనం ఏర్పాట్లు...**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలో భక్తులకు,వినాయక మండప నిర్వాహకు లకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా నిమజ్జనం ఏర్పాట్లు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అధికారులతో ధర్మపురి గోదావరి తీరాన్ని పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలకు భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ , మున్సిపల్ శాఖలు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యంగా సానిటరీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించాలని అధికారులను ఆయన ఆదేశించారు. నంది చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక నుండి వినాయకుల నిమజ్జనాలకు వెళుతున్న స్వామివార్లకు స్వాగతం పలికి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



**-కబడ్డీ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్ 06 :** ప్రస్తుత కాలంలో విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీం నగర్ అర్బన్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యం లో మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన ఎస్జీఎఫ్ అర్బన్ కబడ్డీ పోటీలను ఆయన లాంచనంగా ప్రారంబించారు. అంతకుముందు ఆయన జ్యోతి ప్రజ్వల న చేసి క్రీడా పతాకాన్ని ఆవిస్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుంద న్నారు. నూతన క్రీడా పాలసీతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుం డడం గర్వకారణమన్నారు. జిల్లాలో మానేరు విద్యాసంస్థలు క్రీడారంగాని చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యా సంస్థల ఆధ్వర్యంలో జాతీయ,రాష్ట్ర పోటీలు జరుగడం ఆనందించదగ్గ విషయమన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ పోటిల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. సుడా పరంగా జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మానేరు విద్యాసంస్థల అధినేత కడారిఅనంతరెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవ త్సరం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు సముచిత స్థానాన్ని కల్పిస్తు న్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. భవిష్యత్‌లో మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ పోటీల నిర్వా హణకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం సుడా చైర్మన్ క్రీడాకారులు పరిచయం చేసుకొని పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన కాసేపు అతిథులతో సరదాగా కబడ్డీ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణు గోపాల్, తెలంగాణ కబడ్డీ సంఘం ఉపాధ్యాక్షులు సీహెచ్ సంపత్ రావు,పెటా టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్,ఆడేపు శ్రీనివాస్, అర్బన్ ఎస్జీఎఫ్ కార్యదర్శి అంతటి శంకరయ్య, సైక్లింగ్,వుషు క్రీడా సంఘాల అధ్యక్షులు బుర్ర మధుసూదన్ రెడ్డి,బార విద్యా సాగర్, పీపీఈటీఏ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్, దారం గౌతం రెడ్డి తో పాటు పీడీ, పీఈటీలు సిలివేరి మహేందర్, కూరపాటి లక్ష్మీనారాయణ, ఆనంద్, శ్రీధర్ రెడ్డి, చిరంజీవి, లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 6 :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలో ఎంత మంది ఇన్, ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని. రోగి లక్షణాలు రికార్డు చేయాలి ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలన్నారు. ఈ తనిఖీలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఏపీఆర్డీఓ లక్ష్మణరావు, జిల్లా వైద్య పోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, కోడిమ్యాల మండల ఎంపీడీవో స్వరూప, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**-ధర్మపురి ఏఎంసి చైర్ పర్సన్ లావణ్య లక్ష్మణ్**



**చురకలు విలేకరి,ధర్మపురి, సెప్టెంబర్ 6 :** మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ అన్నారు. శనివారం సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి మండలంలోని రాజారం గ్రామంలో కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. మొత్తం 32 మంది లబ్ధిదారు లకు కుట్టు మిషన్ల పంపిణీ తోపాటు సర్టిఫికెట్ల ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తోందన్నారు. ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం విద్య,ఉపాధి,స్వయం ఉపాధి, ఆర్థిక ప్రోత్సాహం అనే నాలుగు ముఖ్య మైన స్తంభాలపై పథకాలు రూపొందిం చిందని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కు కుంటే కుటుంబం బలపడుతుందని, కుటుంబం బలపడితే సమాజం బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి కిషోర్,జైన పిఏసిఎస్ చైర్మన్ నరేష్,ధర్మపురి ఆలయ చైర్మన్ జక్కు రవిందర్,ధర్మపురి తహసిల్దార్ ఎరుకొండ శ్రీనివాస్,స్టార్ మహిళా మం డలి ఎన్జీవో అధ్యక్షులు అనీష్ ఫాతిమా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేశ్,చిలుముల లక్ష్మణ్, సుముఖ్,ఎదులపురం మహేందర్, రంగు అశోక్, లబ్ధిదారులు గ్రామ పెద్దలు ,ప్రజలు పాల్గొన్నారు.